**కామెడీ కథ**

# సార్థక డిస్కషన్

## అప్పలమ్మ టూరింగ్ టాకీస్‌లో ఫిలిం బాక్సు సాక్షిగా అహోబిలానికి జ్ఞానోదయమైంది.

**ఆహా... ఏం సినిమా... ఏం సీన్లు...ఏం జనం... ఏం చప్పట్లు. తీస్తే గీస్తే దీన్ని మించింది తియ్యాలి.**

అహోబిలం హృదయం పూర్తిగా ఉప్పొంగిపోయింది. ఉద్వేగంతో ఆనందబాష్పాలు, బాష్పవాయుగోళాల్లా విరజిమ్మాయి. కళ్లు తుడుచుకుంటూ పారవశ్యంతో తల ఊపుకుంటూ ఇంటికి వచ్చాడు.

★ ★ ★

అహోబిలానికి ఉన్న సినిమా 'పిచ్చి' ఇప్పటిది కాదు. నిక్కర్లు జారే వయసులో మొదలైన దురద లిక్కర్లు తాగే వయసు వచ్చే సరికి తామరగా మారింది. అప్పుడప్పుడు పేపర్లు, వీక్లీలో సినీ ప్రముఖుల సక్సెస్ స్టోరీలు చదివినప్పుడు అర్జంటుగా ఆస్తులన్నింటినీ అమ్మిపారేసి 'తిరస్కార్' అవార్డు లెవల్లో సినిమా తీసిపారేయాలని డ్రీమ్స్‌లోకి వెళ్లిపోతుంటాడు. అయితే ఆ డ్రీమ్స్‌ని అహోబిలం నాన్న కహోబిలం కత్తెర పట్టుకుని సెన్సార్ ఆఫీసర్‌లా ఎప్పటికప్పుడు కట్ చేస్తూ అహోబిలాన్ని కంట్రోల్ చేస్తున్నాడు.

అయితే ఇప్పుడు చూసిన కహాలీవుడ్ సినిమా 'సూడో సోడా బాటిల్' ద్వారా ఉత్తేజితుడైన అహోబిలం ఫిలిం మ్యాగజైన్ సాక్షిగా భీష్మప్రతిజ్ఞ చేసాడు. ఈసారి ఎలాగైనా సినిమా తీసిపారేయాలని..

★ ★ ★

ఫలితంగా... పంచాయితీ!

''... సరే నీకోసం మనకున్న రెండెకరాలు అమ్మేసి డబ్బు నీ చేతిలో పెడ్తున్నాను. ఒక్కగానొక్కడివి, నీ భవిష్యత్ ఏమవుతు దోనని బెంగగా ఉందిరా బిలం!'' తండ్రి కహోబిలం కన్నీళ్లు పెట్టుకున్నాడు.

సీను బరువుగా సెంటిమెంటల్‌గా ఉండటంతో అహోబిలం గుప్పెట మూసి చిటికెన వేలు తెరిచి తండ్రి కన్నీళ్లు స్టయిల్‌గా తుడిచి, తలపైకెత్తి ఇంటికప్పు వైపు చూస్తూ...

''ఈ సృష్టిలో సాధించలేనిది ఏమీ లేదు నాన్న! ఏమీ లేదు..ముందు కృషి చేస్తే ఆపైన ఖుషీ చెయ్యొచ్చు! నాన్న చెయ్యొచ్చు..!'' అని ఒక డైలాగు వదిలి గట్టిగా వేడిగా భారమైన నిట్టూర్పు విడిచి, వెంటనే బట్టలు సర్దుకుని కొంచెం సినిమా జ్ఞానం ఉన్న తన బాల్య స్నేహితుడైన 'రంబాబు'ని తీసుకుని హైదరాబాద్ బయలుదేరాడు అహోబిలం.

★ ★ ★

సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగి రిటైరింగ్ రూం తీసుకోబోతుంటే రంబాబు అడిగాడు.

''ఇదేంటి బాసూ? మరీ చీప్‌గా ఇక్కడ దిగడం ఏంటి? ఫైవ్‌స్టార్ హోటల్ కాకపోతే... కనీసం త్రీస్టార్ హోటల్‌లో రూం తీసుకోవచ్చుగా? పైగా నాకసలే రోజా మందు, గుట్కా లేనిదే నిద్ర పట్టదు''

''మనది లోబడ్జెట్ సినిమా, అనవసరపు ఖర్చులు ఉండకూడదు. నువ్వు కంట్రోలు చేసుకోవాల్సిందే!''

''ఏంటా బాసూ... రమ్ము లేనిదే రంబాబు లేడీ, ఎట్లా చచ్చేది చెప్పు!'' బాధగా అన్నాడు రంబాబు.

చివరకు ఎలాగైతేనేం అహోబిలం మీదపడి రోజుకు నాలుగు ప్యాకెట్ల గుట్కా, సాయంత్రం మాత్రమే ఒక క్వార్టర్ లిక్కర్ ఇచ్చేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నాడు రంబాబు.

మధ్యాహ్నం రైల్వే క్యాంటీన్‌లో నాన్ వెజిటేరియన్ రిఫ్రెష్‌మెంట్ రూంలో పీకల దాకా మెక్కి అలసిపోయి 'బ్రేవ్' అని త్రేల్చి మూతి తుడుచుకుంటూ

''ఆ... లంబాడి హిల్స్‌లో నాకు తెలిసిన అసిస్టెంట్ డైరెక్టరు ఒకడు ఉన్నాడు. వాడ్ని పట్టుకుని ఎవరన్నా రైటరు ఉంటే పట్టుకొస్తాను. నువ్వు రెస్టు తీసుకో!'' అంటూ ఓ రెండొందలు తీసుకుని వెళ్లిపోయాడు రంబాబు.

ప్రయాణపు బడలికతో నిద్రలోకి జారిపోయాడు అహోబిలం.

★ ★ ★

ప్రముఖ నిర్మాత నరేష్ ప్రొడక్షన్స్ అధినేత కామానాయుడు నంబర్ వన్ హీరో సిరంజీకి ఫోను చేసి- ''మనం సంక్రాంతికి రిలీజ్ చేద్దామనుకున్న మన పిక్చర్‌కి పోటీగా మరో పిక్చర్ తయారు చేస్తున్నారని ఫీల్డ్‌లో అనుకుంటున్నారు!'' అన్నాడు.

''ఎవరిదండీ అది!'' ఆసక్తిగా అడిగాడు సిరంజీ.

''ఎవరో అహోబిలంగారని కొత్త నిర్మాత. ఒకే ఒక్క సినిమా నిర్మించకముందే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యాడు''

''అరే..అయితే మన పిక్చర్ రిలీజ్ వాయిదా వేసుకుందాం!'' అన్నాడు సిరంజీ.

కామానాయుడు గట్టిగా నిట్టూర్చి ''చూద్దాం! మీకు మళ్లీ ఫోను చేస్తాను!''

అహోబిలం ఉలిక్కిపడి లేచాడు. ఎంత మంచి కల!

ఉబ్బితబ్బిబ్బయి ఆనందంతో భుజాలు తడుముకున్నాడు.

అప్పుడే రైటర్ రంజునాథ్‌ని వెంటబెట్టుకుని తూలుకుంటూ ఎంటరయ్యాడు రంబాబు. రంజునాథ్ ఇప్పుడిప్పుడే డాక్యుమెంటరీలకు డైలాగులు రాస్తూ, సినిమా ఛాన్సుల కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్నాడు.

రంజునాథ్ లోపలికి వస్తూనే రూమును పరిశీలించి నొసలు చిట్లించి, ''మంచి కథలు పుట్టించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలండీ'' అంటూ అయిష్టంగా కూర్చున్నాడు.

''షరే... షరే... అలాగే మారుద్దాం షర్. రేపు తాజ్‌లో రూముబుక్ షేయిస్తా..ఈ రోజుకి ఎడ్జస్ట్ అయిపోండి షర్'' మాటలు కూడబలుక్కుంటూ అన్నాడు రంబాబు.

''ఊ..సరే..రేపు డైరెక్టుగా తాజ్‌కే వస్తాను. ఈ అడ్రస్‌కి పొద్దున్నే కారు పంపించండి'' అని విజిటింగ్ కార్డు ఇచ్చి బయటకు వెళ్లిపోయాడు రంజునాథ్.

రంజునాథ్ వెనుకే బయటకు వెళ్లిన రంబాబు



తుపాకీ తూటాలా లోప ౹కి వచ్చి రైటరుగారు ఇంటికి వెళ్లడానికి టాక్సీ ఛార్జీ అని చెప్పి మరో ఐదొందలు పీక్కుపోయా ు.

ఒక గంట తర్వాత చే లో బాటిల్‌తో తూలు కుంటూ వచ్చిన రంబా ు మీద ఎగిరిపడ్డాడు అహోబిలం.

''అదేంటి బాస్..వం ి రెండొందలకు కక్కు ర్తిపడితే ఎట్లా? రేపు నీ ినిమా రిలీజ్ అయితే లక్షలు లాభం వస్తుంది. ి డబ్బు చూసి మనకు పిచ్చెక్కిపోతుంది. నువ్వ ోంట్ వర్రీ, ఇప్పుడు చెప్పాలి చికెన్ కర్రీ'' అ ుటూ రూము బాయ్ కోసం బెల్లు నొక్కాడు ర ంబాబు.

★ ★ ★

బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లా ండు మేనేజర్ ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ చెమటలు కక్కు ుా ఛాంబర్‌లో బిజీగా ఉన్నాడు. ఐదు నిమిషాల తర్వాత ఎదురుగా వున్న అహోబిలంతో ''సార్... ుీరు ఎకౌంట్‌లో ఉన్న మొత్తం క్యాష్ ఒకేసారి వి ్డా చెయ్యడం వల్ల మా బ్యాంకులో ఉన్న క్యా ి మొత్తం అయిపో యింది. మీకు ఇవ్వవలసి ి మిగిలిన బ్యాలెన్స్ హెడ్ ఆఫీసు నుండి తె ్ంచి మీకు రెండు ంటలకల్లా ఎడ్జస్ట్ చేస్తాను, ప్లీజ్ సార్'' అన్నాడు.

స్విట్జర్లాండ్‌లో స్వప్నలోకాల్లో విహరిస్తున్న అహోబిలం ఆంధ్రాలో నిద్రలో మంచం మీద నుండి కిందపడ్డాడు.

★ ★ ★

''ఇంతవరకు ఈ అనంత విశ్వప్రపంచంలో ఎవర్నూ టచ్ చేయని పాయింట్‌తో మనం సినిమా తియ్యబోతున్నాము'' ఫైవ్‌స్టార్ హోటల్లో మందు తాగుతూ, అప్పుడప్పుడూ చిల్లీ చికెన్ నములుతూ సిగరెట్ పొగలు రింగురింగులు తిప్పుతూ అన్నాడు రంజునాథ్.

''ఆ పాయింటు ఏదో త్వరగా షెలవివ్వం డండి షార్!'' అప్పటికే గుర్రమెక్కి ఖాళీ బాటిల్‌ని నాకుతూ అడిగాడు రంబాబు.

''అదిగో... అక్కడికే వస్తున్నా. మధ్యాహ్నం మీల్స్‌కు ఎరేంజ్‌మెంటు చేసారా'' ఆర్డర్ వేశాడు రంజునాథ్.

అహోబిలం బోయ్‌ని పిలిచాడు.

## కిలారు వెంకటేశ్వరరావు

''మధ్యాహ్నం నేను ఫుడ్ చాలా లైట్‌గా తీసు కుంటానండి, ఇదిగో బోయ్..నాకు మాత్రం చికెన్ బిర్యానీ, సిక్స్టీ ఫైవ్, టిక్కా, మటన్ మంచూరియా, కర్డ్‌రైస్ చివరగా ఒక యాపిల్ జ్యూస్ చాల్లే!'' లిస్టు చెప్పాడు రంజునాథ్.

ఆ లిస్టు విని కళ్లు బైర్లు కమ్మిన అహోబిలం తనకు మాత్రం ఒక చపాతీ చెప్పాడు.

ఒక ప్రక్కన రంబాబు గుర్రుపెట్టి నిద్రపోతు న్నాడు.

అహోబిలం ఆలోచనలో పడ్డాడు. వీళ్లంతా ఖర్చు పెట్టినా తను డొక్క మాడ్చుకుని ఉన్నం దునే బడ్జెట్ కంట్రోలు అవుతుందని, తద్వారా లంబాడి హిల్స్‌లో అధమం ఒక యాభై ఎకరాలు కొనుక్కోవచ్చని సర్దిచెప్పుకున్నాడు.

రంజునాథ్ అప్పటికే మరొక సిగరెట్టు వెలి గించి గుండెల నిండా బలంగా గాలి పీల్చి గది నలు మూలలా ఊది, లేచి రెండు అడుగులు వేసి సీరి యస్‌గా-

''హీరోయిన్‌ని హీరో రేప్ చేస్తుంటే విలన్ వచ్చి రక్షించి హీరోయిన్‌ని పెళ్లి చేసుకుం టాడు. అదే మన పిక్చర్‌లో వెరైటీ

పాయింట్!'' అన్నాడు.

ఆ పాయింట్ విని అహోబిలం ఆనందంతో వీపు చరుచుకుని ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

రంబాబు మత్తు వదిలిపోయింది. లేచి కూర్చుని-

''ఆహా... ఓహో... వెరైటీ అంటే ఏంటో అనుకున్నాను. మరీ ఇంత బ్రహ్మాండంగా ఉంటుందనుకోలేదు. పాయింట్ బాగానే ఉంది కానీ, జనాలు రిసీవ్ చేసుకుంటారా? అనుమానంగా అడిగాడు.

రంజునాథ్ కసిగా ఇంకో దమ్ము పీకి, గ్లాసులో ఉన్న ఆఖరి చుక్క మింగేసి మనం సరికొత్త సంప్రదాయానికి తెర లేపుతున్నాం. బూజుపట్టిన బూర్జువా సిద్ధాంతాలు ఇకపై చెల్లవు. చెల్లవు'' అని ఆవేశంతో పిడికిలి బిగించాడు.

''నువ్వు తెర లేపుతున్నావురే. జనం తెరలు చించకుండా చూసుకో నాయనా!'' స్వగతంగా అనుకున్నాడు రంబాబు.



చివరకు ఆ పాయింట్ మీదే కథను తయారు చేయడానికి నిశ్చయించారు. ఆ తర్వాత అదే హోటల్లో మరో నెల రోజులు కథ చపాతీలా సాగి పూరీలా పొంగి క్లైమాక్స్‌కు వచ్చింది.

''ఇప్పుడు క్లైమాక్స్‌లో మరో విప్లవం సాధించబోతున్నాము'' ఎనౌన్స్ చేశాడు రంజునాథ్.

అహోబిలం, రంబాబు ఆసక్తిగా చెవులు రిక్కించారు. రంజునాథ్ గొంతు సవరించుకుని క్లైమాక్స్ చెప్పడం మొదలుపెట్టాడు-

''హెలికాప్టర్‌లో హీరో, హీరోయిన్‌ని తీసుకుని పారిపోతూ ఉంటాడు. కింద విలన్ సరికొత్త 'హీరో' సైకిల్ వేసుకుని హెలికాప్టర్‌ని ఛేజింగ్ చేస్తూ ఉంటాడు. హెలికాప్టర్‌ని, సైకిల్‌ని, సైకిల్‌ని హెలికాప్టర్‌ని మార్చి మార్చి అరగంటసేపు చూపించిన తర్వాత, కింద ఉన్న ఉల్లిపాయ తోట నుండి ఒక పెద్ద ఉల్లిపాయ పీకి గురి చూసి హెలికాప్టర్ మీదకు విసురుతాడు విలన్. ఆ దెబ్బకు హెలికాప్టర్ రెక్కలు తెగిన పక్షిలా ఉల్లి తోటలో ఉన్న బావిలో కుప్ప కూలిపోతుంది. హీరోయిన్ క్షేమంగా ఉల్లి తోటలో ఉన్న మల్లెపూవుల మీద వయ్యారంగా ల్యాండ్ అవుతుంది. విలన్, హీరోయిన్ స్లో మోషన్ నడిచి వస్తుంటే వెనుక హీరో ఉన్న హెలికాప్టర్ 'బ్లాస్ట్' అయిన మంటలు చూపిస్తాం!'' రొప్పుతూ చెప్పడం ముగించి కొంచెం మందు తాగి గొంతు గోక్కున్నాడు.

రంబాబు క్లైమాక్స్ విని ఆనందంతో అహోబిలం వీపు మీద ఒక చరుపు చరిచి- ''అయితే శుభం కార్డు వెయ్యడమేనా లేటు?'' మెలికలు తిరుగుతూ అడిగాడు.

''కాదు వెరైటీగా ఉంటుంది 'అంతం' అని వేద్దాం'' కాగితాలు సర్దుకుంటూ అన్నాడు రంజునాథ్.

అహోబిలం ట్రాన్స్‌లోకి వెళ్లిపోయాడు.

## త్వరలోనే కాశ్మీరా పెళ్లి!

**హిందీ సినీ రంగంలో రొమాంటిక్ స్టార్‌గా గుర్తింపు కలిగిన కాశ్మీరా షా- ఇక జీవితంలో స్థిరపడదామనే నిర్ణయానికొచ్చినట్టుంది. త్వరలోనే ఆమె పెళ్లి చేసుకోబోతోంది. ఓ ప్రయివేట్ ఆర్థిక సంస్థకి చైర్మన్‌గా పనిచేస్తున్న ఓ ఆసామీని వివాహమాడేందుకు కాశ్మీరా నిర్ణయించుకుందిట. వీరి ఎంగేజ్‌మెంట్ కూడా ఇటీవలే జరిగిందని బాలీవుడ్ వార్తలు.**

''ఆ... రేపు వచ్చి నటీనటవర్గాన్ని సెలక్ట్ చేద్దాం!'' అని చెప్పి అడ్వాన్స్ తీసుకుని వెళ్లిపోయాడు రంజునాథ్.

★ ★ ★

'తిరస్కార్' అవార్డ్స్ ఫంక్షన్.

''ఛ... షిట్... షేమ్.. ఇంతకాలం నిలుపుకుంటూ వస్తున్న నా పరువు ప్రతిష్ఠ మంట కలసిపోయింది డార్లింగ్ ష్వార్జ్ ట్రిగ్గర్!'' గట్టిగా ఘీంకరించాడు స్టీవెన్ స్టీల్ బర్గర్.

''ఏమైంది స్టీల్ బర్గర్'' అనునయంగా అడిగాడు ష్వార్జ్ ట్రిగ్గర్.

''ఏంటి? ఏమయ్యేది. ఇన్నాళ్లూ 'కాళీ వుడ్'కు పోటీలేకుండా 'తిరస్కార్ అవార్డ్' మనం గెలుచుకుంటూ వస్తున్నాము.

ఎవరో అహోబిలం అని ఇండియన్ ఈసారి మనకు కాకుండా అవార్డు తన్నుకుపోయేట్లు ఉన్నాడు.

ఏ మెంబరు చూసినా ఆయన పిక్చర్ గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. వాటే షేమ్... వాటే షేమ్!'' అంటూ ఎదురుగా ఉన్న బల్లలను గట్టిగా కొట్టసాగాడు.

ఎవరో తన వీపు మీద గట్టిగా కొట్టడంతో ఉలిక్కిపడి నిద్రలేచాడు. అహోబిలం.

ఎదురుగా రంబాబు.

''ఏంట్రా అంత మొద్దు నిద్ర. ఫోను రింగవుతోంది ఎత్తు త్వరగా. ఎవరంటావు? బయ్యరంటావా?

స్టోరీ డిస్కషన్ అయిన వెంటనే అడ్వాన్సు ఇవ్వడానికి ఇంత త్వరగా వస్తారని అనుకోలేదు బాబోయ్!''

గంతులేస్తూ చంకలు గుద్దుకున్నాడు రంబాబు.

ఆనందంతో వణుకుతున్న చేతులతో రిసీవర్ ఎత్తి స్టైయిల్‌గా- ''హెలేవ్'' అన్నాడు అహోబిలం.

''మీరు కౌంటర్లో డిపాజిట్ చేసిన డబ్బు హోటల్ రూముకు అద్దెకు, టెలిఫోన్ బిల్లులకు, ఫుడ్డుకు సరిపోయింది.

ఇంకా మీరు రూము కంటిన్యూ చేయదలుచుకుంటే అడ్వాన్సు చెల్లించండి సార్'' అని ఫోనులో హోటల్ మేనేజర్ చెప్తుంటే అహోబిలం స్పృహ తప్పి పడిపోయాడు.

అలా అహోబిలం ఆస్తి అంతా స్టోరీ డిస్కషన్లో పప్పు-పులుసు-పకోడీలకే సరిపోయింది.